ప్రజాశక్తి

శుక్రవారం 18 జూలై 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

రాష్ట్రపతి ముర్ము నుండి సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారాన్ని అందుకుంటున్న మంత్రి పి.నారాయణ, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ హెచ్‌ఎం.ధ్యానచంద్ర

విఎంసికి సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారం ప్రదానం

- రాష్ట్రపతి నుండి స్వీకరించిన మంత్రి నారాయణ, మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్-2024 పురస్కారాన్ని అందుకుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాల ప్రదానోత్సవం గురువారం న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్లో జరిగింది. సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి పి.నారాయణ, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి,, కమిషనర్ హెచ్‌ఎం. ధ్యానచంద్ర అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల జనాభాకన్నా ఎక్కువ ఉన్న జాబితాలోకి ఇండోర్, సూరత్, నవీ ముంబై తర్వాత విజయవాడ నగరపాలక సంస్థ చేరుకోవటం ఇదే మొదటి సారన్నారు. విజయవాడకు మరో పురస్కారం గార్బేజ్ ఫ్రీ సిటీ కేటగిరీలో సెవెన్ స్టార్ రేటింగ్ వచ్చిందన్నారు. 3 లక్షల నుండి 10 లక్షల జనాభా కలిగిన గుంటూరు, 50 వేల నుండి మూడు లక్షల జనాభా కేటగిరీలో తిరుపతి ఈ పురస్కారాలను అందుకున్నాయన్నారు. స్పెషల్ కేటగిరీలో జీవీఎంసీ, మినిస్టీరియల్ అవార్డు క్యాటగిరిలో రాజమండ్రి అవార్డు అందుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ఐదు నగరాలకు అత్యుత్తమ పురస్కారమైన స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారం రావటం ఎంతో గర్వకారణమన్నారు. విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 2021 తర్వాత మళ్లీ 2024లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోవటం ఇది రెండోసారన్నారు. ఇప్పటివరకు విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ స్థానాలలోనే నిలుస్తున్నందున సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారం దక్కిందన్నారు. దీనికి ముఖ్యకారణమైన ప్రజలు, పారిశుధ్య కార్మికులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ సూపర్ స్వచ్ఛత (మిగతా 2లో)



భారీ వర్షం...

- ఎండ వేడిమి నుంచి ఉపశమనం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- అధ్వానంగా పారిశుధ్య నిర్వహణ

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వేసవిని తలపిస్తున్న ఎండలు, అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఒక్కసారిగా కురిసిన వర్షానికి కొంత ఉపశమనం పొందారు. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ముందుగా వీచిన బలమైన ఈదురుగాలులకు హోర్డింగ్‌లు దెబ్బతిన్నాయి. కృష్ణలంక 22, 21, 20, 18, 17, 16, 15 డివిజన్లతోపాటు రామలింగేశ్వర్‌నగర్, పటమట, వన్‌టౌన్ చిట్టినగర్, హెచ్‌బి కాలనీ, కాళేశ్వరరావు మార్కెట్, సింగ్‌నగర్, వాంబేకాలనీ, ప్రకాష్‌నగర్, కండ్రిక ప్రాంతంతోపాటు గాంధీనగర్, గవర్నర్‌పేట, హనుమాన్‌పేట, సిద్ధార్థ పాలీక్లీనిక్ రోడ్డు తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. డ్రైన్లు పొంగిపొర్లాయి. ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి, (మిగతా 2లో)

పోలీసు శిక్షణా కేంద్రం శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి వంగలపూడి అనిత, చిత్రంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఏలూరు రేంజ్ ఐజి అశోక్‌కుమార్, ఎస్‌పి ఆర్.గంగాధరరావు తదితరులు

పోలీసు వ్యవస్థ ఆధునీకరణ

- హోం మంత్రి అనిత
- కృష్ణాజిల్లా పోలీసు శిక్షణా కేంద్రానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు శాఖలో అత్యాధునిక మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని, పోలీసు వ్యవస్థను ఆధునీకరిస్తోందని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం కరగ్రహారం గ్రామంలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం నిర్మాణానికి మంత్రి అనిత గురువారం భూమి పూజ నిర్వహించారు. శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ గతంలో మచిలీపట్నం పోర్టు నిర్మాణ ప్రాంతంలో ఉన్న పూర్వ శిక్షణ కేంద్రం స్థలాన్ని మారిటైం బోర్డు తీసుకోవడం, దానికి ప్రతిఫలంగా వారు కరగ్రహారంలో కేటాయించిన 30 ఎకరాలకు ప్రభుత్వ సహకారంతో మిగిలిన భూమిని సేకరించి దాదాపు 46 ఎకరాలలో నూతన శిక్షణా కేంద్రం నిర్మిస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేదనివిధంగా దీనిని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దుతామన్నారు. పోలీసు వ్యవస్థ పటిష్టతకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, నేరాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను అరికట్టేందుకు డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుంటున్నామని చెప్పారు. భారీగా పెరిగిపోతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు ఈ కేంద్రంలో శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. మచిలీపట్న ప్రాంతంలోని మెరైన్ పోలీసు స్టేషన్‌ను పునరుద్ధరిస్తామని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రూ.32 కోట్లతో 46 ఎకరాల్లో జిల్లా పోలీసు (మిగతా 2లో)

పూడిపోయిన పంట కాల్వలు

- రైతులకు అగచాట్లు

ప్రజాశక్తి - గన్నవరం : కృష్ణాజిల్లాలో సాగునీటి సరఫరాకు, రైతులకు ఉపయోగపడాల్సిన పంట కాల్వలు పూడిపోయాయి. వీటి పూడిక తీతపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పంటలకు సాగు నీరు సరఫరా చేసే కాల్వలు తమ రూపాన్ని కోల్పోతున్నాయి. దీంతో సాగునీటి సరిగా సరఫరా సరిగా జరక్కపోవడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సాగు నీరు సక్రమంగా అందితేనే పంటలకు ఉపయోగకరంగా ఉంటుంది. కానీ గ్రామీణ ప్రాంతాల్లోని పంట కాల్వల పరిస్థితి దారుణంగా తయారైంది. కూటమి ప్రభుత్వం కాల్వల ఆధునికీకరణపై కనీసం దృష్టి పెట్టడం లేదు దీంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఉదాహరణకు గన్నవరం మండలంలో 21 గ్రామాలు ఉండగా, 17,500 ఎకరాల్లో వరి సాగవుతోంది. ఉద్యాన పంటలు 3 వేల ఎకరాల్లో సాగవుతున్నాయి. ఇవికాకుండా కూరగాయలు, మామిడి తోటలు వేలాది ఎకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. అయితే ఏ గ్రామంలో చూసినా రహదారుల వెంట పెద్ద పంట కాల్వలు ఉన్నాయి. అయితే కాల్వల నుండి కంప చెట్లు పేరుకుపోయి ఉన్నాయి. పొదలు అల్లుకున్నాయి. పంటకాల్వల వెడల్పు కూడా కుదించుకుపోయింది. అసలు ఆనవాళ్లే కోల్పోయాయి. ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో పంట కాల్వలను పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు ఆ సంగతి మరిచాయి. దీంతో ఆక్రమణలు పెరిగిపోయాయి. స్వరూపం కోల్పోయాయి. వ్యవసాయంలో కౌలు రైతులు పెరగటంతో యజమానులు పంట కాల్వల పర్యవేక్షణ పట్టించుకోవటం లేదు. దీంతో ప్రభుత్వ రెవెన్యూ కొలతల ప్రకారం ఉండాల్సిన వంట కాల్వలు రోజురోజుకూ కుంచించుకు పోతున్నాయి. భూముల ధరలు (మిగతా 2లో)

నీరు సక్రమంగా పారని కాల్వ

పంట కాల్వలో పెరిగిన పిచ్చి మొక్కలు

కేంద్ర బృందం పర్యటన

సంక్షేమ పథకాల అమలు పరిశీలన

ప్రజాశక్తి - తోట్లవల్లూరు : కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు, చిన పులపాక గ్రామాల్లో గురువారం కేంద్ర బృందం పర్యటించింది. బొడ్డపాడు సచివాలయం వద్ద సర్పంచ్, రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు మూడే శివశంకర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందుతున్నాయా, అవకతవకలు జరిగాయా అనే అంశాలను ఆరా తీయడానికి కేంద్ర బందం పర్యటించింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, గృహ నిర్మాణ పథకం, డ్వాక్రా మహిళలకు రుణాలు, రోడ్లు, మంచినీటి పథకాలు, పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకం అమలు, అంగన్వాడీల నిర్వహణ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నిర్వహణ క్షేత్రస్థాయిలో ఎలా ఉందో కేంద్ర బందం సభ్యులు పరిశీలించారు. ప్రజల నుంచి వివరాలు తెలుసుకున్నారు. డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, ఎంపీడీవో రవికాంత్, ఇఒపిఆర్‌డి వెంకటేశ్వరమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సుబ్బారావు, కార్యదర్శి డి.రమాదేవి పాల్గొన్నారు.

బొడ్డపాడు కార్యాలయంలో వివరాలు సేకరిస్తున్న కేంద్ర బృందం

పోలీసు వ్యవస్థ ఆధునీకరణ

(మొదటి పేజీ తరువాయి)

శిక్షణా కేంద్రాన్ని ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. ఇదే ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ శిక్షణా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. భావితరాలకు జిల్లా చరిత్ర తెలిపే విధంగా జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య, కృష్ణ పత్రిక వ్యవస్థాపకులు ముట్నూరి కష్ణారావు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వంటి ప్రముఖుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ మాట్లాడుతూ ఈ శిక్షణా కేంద్రానికి స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య, భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి ప్రముఖుల పేర్లు పెట్టాలని కోరారు. ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరంలో ఏలూరు రేంజిలోని ఆరు జిల్లాల్లో 23 వేలు, కష్ణాజిల్లాలో 4 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో క్లిష్టతర కేసులను ఛేదిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గన్నవరం, గుడివాడ, పామర్రు ఎంఎల్ఎలు యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎఎస్‌పి సత్యనారాయణ, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ సీఈ వేణుగోపాల రాజు, ఎస్ఇబి సంజయ్ సునీల్ కుమార్, ఇఇ జి.శ్రీనివాసరావు, డిఇఇ వి.వెంకటరెడ్డి, ఎఇఇ వై.గోపికష్ణ, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ డిఎస్‌పి చప్పిడి రాజా, ధీరజ్ వినీల్, టి.విద్యశ్రీ, బందరు ఆర్డిఓ కే స్వాతి పాల్గొన్నారు.

భారీ వర్షం...

(మొదటి పేజీ తరువాయి)

కాళేశ్వరరావు మార్కెట్ లోబ్రిడ్జి ప్రాంతాల్లో నీరు నిలిచింది. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెతో చెత్తపేరుకుపోయింది. దీనికితోడు భారీ వర్షం కురవడంతో మురికివాడలు, కొండ ప్రాంతాలు, నగర శివారు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. ఈగలు, దోమలు పెరిగిపోయి స్థానిక ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మరోవైపు లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తోడించే పరిస్థితి లేకుండా పోయింది. దెబ్బతిన్న డ్రైనేజీలు, పొంగిపొర్లుతున్న యుజిడి మ్యాన్‌హోల్స్ కారణంగా రహదారులపైకి మురుగునీరు చేరింది. కృష్ణలంక బ్రమరాంభపురం, 17, 18 డివిజన్లలోని రాణిగారితోట, రామలింగేశ్వర్‌నగర్, గవర్నర్‌పేట తదితర ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. బీసెంట్ రోడ్డు మహంతి మార్కెట్, రైతు బజార్లు, ముఖ్యకూడళ్లలో పేరుకుపోయిన చెత్త వర్షపునీటితో కలిసిపోవడంతో పరిస్థితి దారుణంగా తయారయింది.

పూడిపోయిన పంట కాల్వలు

పెరగటంతో అన్ని గ్రామాల్లోనూ రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిసాయి. ఈ దెబ్బకు పంట కాలువల్లో వేసిన చిన్నపాటి తూములను సైతం ఆక్రమణకు గురయ్యాయి. వెంచర్‌దారులకు రాజకీయ మద్దతు ఉండటంతో రైతులు మిన్నకుండిపో తున్నారు.

ఉపాధి పథకం ద్వారా అభివృద్ధి చేయాలి

ఏటా ఉపాధి హామీ చట్టం ద్వారా పంట కాల్వల తవ్వకాన్ని చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఉపాధి కార్మికులతో పూడిక తీత పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. కాల్వలను సక్రమంగా తవ్వించి సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని విన్నవించుకుంటున్నారు. వేసవికి ముందే ప్రభుత్వ శాఖలు సమన్వయంతో వీటి పనులు చేపట్టాల్సి ఉన్నా పట్టించుకోలేదు. దీంతో రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు. రైతులకు మేలు చేస్తున్నామంటున్న ప్రభుత్వం ఆచరణలో పట్టించుకోవడంలేదని రైతులు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సాగునీటి కాల్వలను భద్రంగా ఉంచాల్సి ఉండగా వాటిని డంపింగ్ కోసం వినియోగిస్తున్నారు. దీంతో పంట కాల్వలు, చెరువులు వ్యర్థాలకు నిలయంగా మారాయి. ఈ పరిస్థితి నివారించాల్సిన గ్రామ పంచాయతీలు చోద్యం చూస్తున్నాయి. ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి.

విఎంసికి స్వచ్ఛత పురస్కారం ప్రదానం

(మొదటి పేజీ తరువాయి)

లీగ్‌లో స్థానం దక్కించుకోవాంటే గత మూడేళ్లలో కనీసం ఒక్కసారైనా మొదటి మూడు స్థానాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు పొందాల్సి ఉంటుందన్నారు. 2024 సంవత్సరం వరకు మొదటి 20 స్థానాలలో నగరం ఉండాలని, ఈ నిబంధనలకు అనుగుణంగా విజయవాడ నగరపాలక సంస్థకు అర్హతలు ఉన్నందున సూపర్ స్వచ్ఛత లీగ్‌లో అత్యుత్తమ స్థానాల్లో ఉన్న ఇండోర్, సూరత్, నవీ ముంబైతో పాటు విజయవాడ నగరపాలక సంస్థ కూడా స్థానం దక్కించుకుందని తెలిపారు. ఈ పురస్కారం

విఎంసికి వచ్చిన స్వచ్ఛత పురస్కారాన్ని రాష్ట్రపతి ముర్ము నుండి స్వీకరిస్తున్న మంత్రి పి.నారాయణ, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ హెచ్‌ఎం.ధ్యానచంద్ర

పొందడంతో తనతోపాటు గత మూడేళ్లుగా విఎంసిని ఉత్తమ స్థానాల్లో నిలిపిన కమిషనర్లు ప్రసన్న వెంకటేష్, స్వప్నల్ దినకర్ పుండ్కర్ పాత్ర కూడా ఎంతో ఉందన్నారు. ఇప్పటికే విజయవాడ నగరానికి వాటర్ ప్లస్ సర్టిఫికేషన్ ఉందని, స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా గార్బేజ్ ఫ్రీ సిటీలో సెవెన్ స్టార్ రేటింగ్ వచ్చిందని తెలిపారు. 2024లో స్వచ్ఛ సర్వేక్షన్‌లో పురస్కారం రావడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎంసి అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, ఎస్ఇ (ప్రాజెక్ట్స్) పి.సత్యకుమారి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారం ఒకటి... ఢిల్లీ వెళ్లింది 10 మంది...

విఎంసికి వచ్చిన 'సూపర్ స్వచ్ఛతా లీగ్" పురస్కారం స్వీకరించడానికి సంప్రదాయానికి భిన్నంగా పది మంది వరకు వెళ్లడంపై విమర్శలు వస్తున్నాయి. విఎంసికి గత ఏడెనిమిదేళ్ల నుండి వస్తున్న ఏదో ఒక అవార్డును స్వీకరించడానికి రాష్ట్ర స్థాయిలో సంబంధిత మంత్రి/అధికారి, విఎంసి నుంచి మేయర్, నగర కమిషనర్ లేదా ప్రజారోగ్య విభాగం (సిఎంఒహెచ్) ముఖ్యఅధికారి, మరో అధికారి వెళ్తుండేవారు. అయితే ఈసారి మేయర్, కమిషనర్‌తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు, ఒక కార్మికుడు, చివరకు పిఆర్ఒ స్థాయి సిబ్బంది సైతం సుమారు 10 మంది వరకు వెళ్లడంపై విమర్శలు వస్తున్నాయి. వీరికయ్యే భారీ స్థాయి ఖర్చును ఎవరు భరిస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. పోను-రాను ఫ్లైట్ టికెట్ల దగ్గర నుంచి ఢిల్లీలో లాడ్జింగ్-బోర్డింగ్, ఇతర ఖర్చులన్నీ కలిపి తడిచి మోపెడవుతాయని పౌర సంఘాలు విమర్శిస్తున్నాయి.

మహారాజశ్రీ విజయవాడ 3వ అదనపు సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టులో

E.P. No. 45/2022, in O.S. 1293/2007

Between :
Anutha Tibra .... DHR
And
M/s. Datta Constructions, rep. by it□s Partner singaraju Venkata Ganga Bala Subrahmanyam, and its Managing Partner Jonnalagadda Rama Krishna, D.No. 29-1-20, Sri Datta Towers, Seshadri Sastry Street, Governorpet, Vijayawada - 520002

డిహెచ్ఆర్ షెడ్యూలు దాఖలా స్థిరాస్తికి తన పేర విక్రయ దస్తావేజు వ్రాయించి రిజిష్టరు చేయించగలందులకు దాఖలు చేయించిన పై నెంబరు ఇ.పి.లో మీకు సిపిసి CPC Order XXI రూలు 34 ప్రకారం కోర్టువారు నోటీసు జారీ చేసినందున పై నెంబరు ఇ.పి.లో మీ హాజరు నిమిత్తం పై నెంబరు ఇ.పి. 1-8-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కాబట్టి మీరు సదరు 1-8-2025 వాయిదాతేది ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హ్యాజరై మీ అభ్యంతరాలు తెలుపుకొనని యెడల పై నెంబరు ఇ.పి. మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచటమైనది.

ఇట్లు
ఎ.బాలాజీ, అడ్వకేట్,
కృష్ణలంక, విజయవాడ.
సెల్ : 98484 63889

విజయవాడ
ది.14-7-2025

In the court of the IIIrd Addl. Civil Judge (Junior Divsion) at Vijayawada
O.S.No. 633/2024

Between:
Veshapogu Jashuva - Plaintiff
And
1) Veshapogu Yesupadam
2) Veshapogu Yesteru Rani
3) Veshapogu Elizabeth Rani
4) Veshapogu Ebenizer
- Dependants

S/o. (Late) Bhupathi Rao, aged 36 years, R/o. D.No. 14-301, Beside Vijaya Public School, Yanamalakuduru-520007, Penamaluru Mandal, Krishna Dist.

పై నెంబరు దావాలో 4వ ప్రతివాది Veshapogu Ebenizer కి నోటీసు నిమిత్తం ది.06-08-2025 తేదీన వాయిదా అయివున్నది. కావున పైన తెలిపిన తేదీన, పైన తెలిపిన కోర్టు నందు ఉదయం గం॥ 10.30 ని॥లకు, మీరు గాని, మీ తరపున న్యాయవాది గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్నచో తెలియపరచగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

By order
Hon'ble IIIrd Addl. Civil Judge (Jurnior Divsion)

G.R.K.S. BALAJI
Advocate for Plaintiff
H.No. 29-25-63, Vemurivar Street,
Surya Road Pet, Vijayawada-520002.
Cell: 9866113789

వాయిదా తేది: 06-08-2025
Vijayawada, 16-07-2025

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S. 250/2024

Between :
Dontagani Srinivasa Rao .... Plaintiff
And
Garikapati Divya W/o Naga Subramanyam, C/o Garikapati Pothuraju, R/o Door No. 5-13, Puttlacharuvu Post, Mandavalli (M), Eluru District. Pin - 521345
.... Defendent No.8

ఈ నెంబరు దావాలో సదరు 8వ ప్రతివాదికి కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించిన అందుకొనక పోవుటచే పై కోర్టువారు పేపరు పబ్లికేషన్ ఆర్డర్ పాస్ చేసియున్నారు. సదరు 8వ ప్రతివాది ది. 1-8-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలున్న తెలుపు కోవలెను. లేనిచో వారి పరోక్షంన దావా తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయట మైనది.

వాయిదాతేది : 01-08-2025

ఇట్లు
డి.వి.రమణారెడ్డి,
పి.శ్రీనివాసరావు,
అడ్వకేట్స్, విజయవాడ.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.A. No. 1485/2024 in O.S. No.250/2024

Between :
Dontagani Srinivasa Rao
.... Petitioner/ Plaintiff
And
Garikapati Divya W/o Naga Subramanyam, C/o Garikapati Pothuraju, R/o Door No. 5-13, Puttlacharuvu Post, Mandavalli (M), Eluru District. Pin - 521345
.... Respondent No.8 / Defendent No.8

ఈ నెంబరు పిటీషన్‌లో ఐ.ఎ. నెం.1485/2024లో సదరు 8వ రెస్పాండెంట్‌కు కోర్టు ద్వారా ఎన్నిసార్లు ఐ.ఎ. నోటీసులు పంపించిన అందుకొనక పోవుటచే పై కోర్టువారు పేపరు పబ్లికేషన్ ఆర్డర్ పాస్ చేసివున్నారు. సదరు 8వ రెస్పాండెంట్ ది. 1-8-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలున్న తెలుపు కోవలెను. లేనిచో వారి పరోక్షమున ఐ.ఎ. నెం. 1485/2024 తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 01-08-2025

ఇట్లు
డి.వి.రమణారెడ్డి,
పి.శ్రీనివాసరావు,
అడ్వకేట్స్, విజయవాడ.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. మెస్సర్స్ శ్రీనివాస శ్రీహరి పౌల్ట్రీ ఫార్మ్స్,** డి.నెం: 3-3, బండిల దొడ్డి వీధి, విస్సన్నపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521215. **2. శ్రీమతి పలగాని నాగమణి (మేనేజింగ్ పార్టనర్), భర్త:** పలగాని రామ కృష్ణారావు, డి.నెం: 3-3, బండిల దొడ్డి వీధి, విస్సన్నపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521215. **3. శ్రీ పలగాని శ్రీహరి ప్రకాష్ (భాగస్వామి),** తండ్రి: పలగాని రామ కృష్ణారావు, డి.నెం: 3-3, బండిల దొడ్డి వీధి, విస్సన్నపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521215. **4. శ్రీ పలగాని శ్రీనివాస్ కళ్యాణ్ (భాగస్వామి),** తండ్రి: పలగాని రామ కృష్ణారావు, డి.నెం: 3-3, బండిల దొడ్డి వీధి, విస్సన్నపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521215. **హామీదారు/లు & తనఖాదారు/లు: 1. శ్రీ పలగాని రామకృష్ణారావు,** తండ్రి: లేట్. పి. నాగేశ్వరరావు, డి.నెం: 3-3, బండిల దొడ్డి వీధి, విస్సన్నపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521215. **2. శ్రీమతి పలగాని నాగమణి, భర్త:** పలగాని రామ కృష్ణారావు, డి.నెం: 3-3, బండిల దొడ్డి వీధి, విస్సన్నపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521215. **3. శ్రీ పలగాని శ్రీహరి ప్రకాష్,** తండ్రి: పలగాని రామ కృష్ణారావు, డి.నెం: 3-3, బండిల దొడ్డి వీధి, విస్సన్నపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521215. **4. శ్రీ పలగాని శ్రీనివాస్ కళ్యాణ్,** తండ్రి: పలగాని రామ కృష్ణారావు, డి.నెం: 3-3, బండిల దొడ్డి వీధి, విస్సన్నపేట, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521215. **5. మరణించిన వారి ఎస్టేట్ - శ్రీమతి పామర్తి పద్మ,** ప్రాతినిధ్యం వహిస్తున్నవారు: శ్రీ కోటేశ్వరరావు & ఇతరులు, డి.నెం: 2-105, చిన్న ఆగిరిపల్లి, ఎన్.టి.ఆర్ జిల్లా, ఏపి-521211 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,41,49,618.89 (అక్షరాలా మూడు కోట్ల నలభై ఒక లక్ష నలభై తొమ్మిది వేల ఆరు వందల పద్దెనిమిది రూపాయల మరియు ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 03.03.2025న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 15-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,41,49,618.89 (అక్షరాలా మూడు కోట్ల నలభై ఒక లక్ష నలభై తొమ్మిది వేల ఆరు వందల పద్దెనిమిది రూపాయల మరియు ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)** వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురని తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి-1: ఎన్.టి.ఆర్ జిల్లా, విస్సన్నపేట గ్రామం మరియు మండలం, కిట్టెమ్మ గుట్ట, ఆర్.ఎస్.నెం.645లో పౌల్ట్రీ షెడ్‌లతో కూడిన ఎకరా 5.25 సెంట్లు (4.25+1.00) విస్తీర్ణంలో ఉన్న ఆస్తి మొత్తం శ్రీమతి పలగాని నాగమణి, భర్త: పి.రామ కృష్ణారావు & శ్రీ పలగాని రామ కృష్ణారావు, తండ్రి: లేట్ పి.నాగేశ్వరరావు పేరున సంయుక్తంగా ఉంది. ఆస్తికి హద్దులు (ఐటమ్.నెం.1: ఎకరా 4.25 సెంట్లు - డాక్యుమెంట్ నెం.765/2005, తేది: 17.03.2005) **తూర్పు:** నెక్కలపు రాఘవయ్య గారి భూమి, **దక్షిణం:** మామిళ్లపల్లి సూర్య చంద్రరావు గారి ఆస్తి, **పడమర:** డొంక / రోడ్డు, **ఉత్తరం:** బంజరు భూమి (బంజర్). ఆస్తి (ఐటమ్ నెం.2: ఎకరా 1.00 సెంట్లు - డాక్యుమెంట్ నెం.3218/2012, తేది: 30.07.2012) హద్దులు: **తూర్పు:** మామిళ్లపల్లి సూర్య చంద్రరావు గారి ఆస్తి, **దక్షిణం:** గట్టు (గట్టు బజార్), **పడమర:** డొంక / రోడ్డు, **ఉత్తరం:** 33.0 అడుగుల వెడల్పు గల ఉమ్మడి మార్గం బంజరు భూమి (బంజర్). **ఆస్తి-2:** కృష్ణాజిల్లా, విస్సన్నపేట గ్రామం మరియు మండలం, బందిల దొడ్డి రోడ్డు, శ్రీ సాయి స్కూల్ దగ్గర, ల్యాండ్ మార్క్ "శ్రీశ్రీ కళాశాల, విస్సన్నపేట", ఆర్.ఎస్.నెం.390/4, సమీప డి.నెం.2-12-(పాత డి.నెం.3-3) 242 చ.గ.ల (193.60+48.40) విస్తీర్ణంలో స్థలం మరియు అందు గల ఆర్.సి.సి నివాస భవనం (జి.ఎఫ్.388 చ.అ.లు) గల ఆస్తి శ్రీ పలగాని రామ కృష్ణారావు, తండ్రి: లేట్ పి. నాగేశ్వరరావు గారి పేరున కలదు. ఆర్.ఎస్.నెం.390/4లో 193.60 చ.గ.ల విస్తీర్ణంలో స్థలం మరియు అందు గల ఆర్.సి.సి భవనంకు హద్దులు. (డాక్యుమెంట్ నెం.590/2003, తేది: 13.05.2003): **తూర్పు:** డి.నెం.3-3 లో దాత యొక్క మిగిలిన ఆస్తి, **దక్షిణం:** పలగాని సత్యనారాయణ గారి ఆస్తి, **పడమర:** కొంత వరకు దాత యొక్క మిగిలిన ఆస్తి మరియు పలగాని వెంకటేశ్వరరావు, **ఉత్తరం:** పలగాని వెంకటేశ్వరరావు గారి ఆస్తి. ఆర్.ఎస్.నెం.390/4లో 48.40 చ.గ.ల విస్తీర్ణంలో స్థలం మరియు అందు గల ఆర్.సి.సి భవనం యొక్క స్థలంకు హద్దులు. (డాక్యుమెంట్ నెం.4972/2017, తేది: 21.10.2017): **తూర్పు:** పంచాయతీ రోడ్డు, **దక్షిణం:** పలగాని సత్యనారాయణ గారి ఆస్తి, **పడమర:** పలగాని రామకృష్ణారావు, **ఉత్తరం:** పలగాని వెంకటేశ్వరరావు గారి ఆస్తి. **ఆస్తి-3:** కృష్ణాజిల్లా, విస్సన్నపేట గ్రామం మరియు మండలం, వికాస్ కళాశాల సమీపంలో, ఆర్.ఎస్.నెం.63/2 & 63/2ఏ లో 5711.20 చ.గ.లు (ఎకరా 1.18 సెంట్లు) ఖాళీ స్థలం ఆస్తి శ్రీ పలగాని రామకృష్ణ రావు, తండ్రి: లేట్ పి.నాగేశ్వర రావు గారి పేరున కలదు. టైటిల్ డీడ్: 599451 ప్రకారం హద్దులు: **తూర్పు:** పలగాని సత్యనారాయణ గారి భూమి, **దక్షిణం:** పలగాని మాణిక్యమ్మ గారి ఆస్తి, **పడమర:** కట్టు కాలువ, **ఉత్తరం:** రోడ్డు (మార్గం). **ఆస్తి-4:** విస్సన్నపేట గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 419/2, సమీప డి.నెం.9-262లో 242.00 చ.గ.ల ఖాళీ భూమి శ్రీ పలగాని శ్రీహరి ప్రకాష్ మరియు శ్రీమతి పలగాని నాగమణి గార్ల పేరున కలదు. హద్దులు: (డాక్యుమెంట్ నెం.4676/2020, తేది: 09.10.2020) **తూర్పు:** చిట్టూరి ప్రభాకరరావు గారి భూమి, **దక్షిణం:** నక్కా రామయ్య యొక్క మెరక భూమి, **పడమర:** పలగాని శ్రీనివాస్ కళ్యాణ్‌కు పామర్తి పద్మ భూమిని కానుకగా అందజేశారు, **ఉత్తరం:** చింతకుంట కట్ట. **ఆస్తి-5:** విస్సన్నపేట గ్రామం & గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం.419/2, సమీప డి.నెం.9-262లో 242.00 చ.గ.ల ఖాళీ భూమి శ్రీ పలగాని శ్రీనివాస్ కళ్యాణ్ మరియు శ్రీమతి పామర్తి పద్మ గార్ల పేరున కలదు. హద్దులు: (డాక్యుమెంట్ నెం.4675/2020, తేది: 09.10.2020) **తూర్పు:** పలగాని శ్రీ హరి ప్రకాష్ కు బహుమతిగా ఇచ్చిన భూమి, **దక్షిణం:** నక్కా రామయ్య యొక్క మెరక భూమి, **పడమర:** చిట్లూరి మాధవి గారి భూమి, **ఉత్తరం:** చింతకుంట కట్ట. **ఆస్తి-6:** విస్సన్నపేట మండలం, చంద్రుపట్ల గ్రామ పంచాయతీ, తిరువూరు రోడ్డు, వికాస్ కళాశాల, మోడల్ డైరీ మిల్క్ యూనిట్ దగ్గర, ఆర్.ఎస్.నెం.320/2, 320/3, 320/4 లో గల ఖాళీ భూమి విస్తీర్ణం ఎకరా 0.62 సెంట్ల (ఎకరా 0.19+0.16+0.27 సెంట్లు)తో కూడిన ఆస్తి శ్రీ పలగాని రామకృష్ణ రావు గారి పేరున కలదు. (డాక్యుమెంట్ నెం.418/2011, తేది: 01.02.2011 మరియు 4189/2021) ఆర్.ఎస్.నెం.320/2 (0.19) & 320/3 (0.16) లో సింగిల్ బిట్ ఎకరా 0.35 సెంట్లకి హద్దులు: **తూర్పు:** పలగాని రామారావు మరియు హక్కుదారు భూమి, **దక్షిణం:** హక్కుదారు భూమి, **పడమర:** హక్కుదారు భూమి, **ఉత్తరం:** పంట కాలువ. ఆర్.ఎస్.నెం.320/4 లో సింగిల్ బిట్ ఎకరా 0.27 సెంట్లకి హద్దులు: **తూర్పు:** చెరువు కట్ట, **దక్షిణం:** పలగాని వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** హక్కుదారు భూమి.

తేది: 15-07-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

శ్రీనివాసరావుకు పుస్తకాన్ని అందజేస్తున్న లోకేష్

లోకేష్‌ను కలిసిన కనపర్తి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అవనిగడ్డ : టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు.. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, పార్టీ నాయకులు నారా లోకేష్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో కనపర్తి మాట్లాడుతూ పాదయాత్ర అనుభవాలతో కూడిన ది వాయిస్ ఆఫ్ పీపుల్ పుస్తకాన్ని ఈ సందర్భంగా లోకేష్ తనకు బహుకరించారని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.

కాటూరులో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : రోటరీ కంటి ఆసుపత్రి, డాక్టర్ జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ ఉయ్యూరు వారి ఆధ్వర్యంలో గురువారం కాటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కె విశ్వమోహన్ వైద్య శిబిరాన్ని ప్రారంభించగా 200 మంది విద్యార్థినీ విద్యార్థులకు రోటరీ వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కె శివ నాగేంద్రం అన్నే సుబ్బారావు భాను ప్రకాష్ నెమ్మది గోపాల్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా గుడివాడ మండల పరిధిలోని అధికార యంత్రాంగం ముందుకు సాగాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. గురువారం గుడివాడ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలో జరుగుతున్న అభివద్ధి పనులు, కూటమి ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలపై ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము, రావిలు మాట్లాడుతూ పార్టీలకతీతంగా స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యతనిస్తూనే సమస్యల పరిష్కారంపై అధికారులు దష్టి పెట్టాలని సూచించారు. అనంతరం గ్రామాల వారిగా సమస్యలపై అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. స్థానిక పరిస్థితులను దష్టిలో ఉంచుకుని, గ్రామాల వారీగా సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఎంపిడిఓ బివై విష్ణు ప్రసాద్, తాసిల్దార్ కిరణ్ కుమార్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రగడ్డ రవి, వాసే మురళి పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

- కృష్ణాజిల్లా ఉద్యాన శాఖ అధికారిణి జ్యోతి

ప్రజాశక్తి-మొవ్వ : ఆయిల్ పామ్ సాగుతో ఆర్థికంగా ఎదగవచ్చుని కృష్ణాజిల్లా ఉద్యాన శాఖ అధికారిని జె జ్యోతి పేర్కొన్నారు. మొవ్వ మండలం కూచిపూడిలో ఘంటసాల వెంకటరత్నంకు చెందిన 2.916 ఎకరాల పొలంలో గురువారం ఉద్యానవన శాఖ,3 ఎఫ్ ఆయిల్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త నిర్వహణలో పామాయిల్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని లాంఛనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నిర్దేశించి జ్యోతి ప్రసంగిస్తూ 193 రూపాయల విలువ గల మొక్క నూరు శాతం రాయితీతో రైతులకి అందిస్తున్నామని, అలాగే నాలుగు సంవత్సరాలు పాటు నిర్వహణ (ఎరువులు, నీటి యాజమాన్యం, అంతర్ పంటలు)లో హెక్టారుకు 21,500 రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే 5 ఎకరాల లోపు సాగు చేసుకొన్న ఎస్సీ ఎస్టీ చిన్న సన్న గారు రైతులకు నూరు శాతం రాయితీపై డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఏజీఎం యు విక్రమ రాజ్, ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ కష్ణాజిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బివి రత్నాచార్యులు, ఘంటసాల కెవికె ఉద్యాన శాస్త్ర విభాగం శాస్త్రవేత్త డాక్టర్ వి మంజువాణి,, గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, మొవ్వ ఏ.ఎం.సి. డైరెక్టర్ డాక్టర్ పోలన అశోక్ కుమార్ పాల్గొన్నారు.

సాగునీరందించి పంటలను కాపాడాలి : రైతుసంఘం

ప్రజాశక్తి-బంటుమిల్లి : మండలంలో సాగునీరు అందక దెబ్బతిన్న వరి పొలాలను రైతు సంఘం నాయకులు గురువారం పరిశీలించారు. మండలంలోని పెందుర్రు, మునిపెడ , నీలి పూడి గ్రామాల్లో రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, బంటుమిల్లి మండలం రైతు సంఘం కార్యదర్శి లంక దాసుల అజయ్ ఘోష్, బంటుమిల్లి మండలం సిఐటియు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు తదితరులు పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే రైతులు దాదాపు ఒక ఎకరానికి 7000 రూపాయలు పైనే ఖర్చు పెట్టారని, సాగునీరు అందకపోవటం వల్ల వరి పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు, కౌలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో సాగునీరు అందించి వరి పొలాలను కాపాడాలన్నారు.

ఎండిన పంటను చూపుతన్న నాయకులు

ఆందోళన చేస్తున్న వైసిపి మహిళా కార్పొరేటర్లు

వైసిపి మహిళా కార్పొరేటర్ల నిరసన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మంత్రి కొల్లు రవీంద్ర , మాజీ మంత్రి పేర్ని నానిల మధ్య పరస్పర ఆరోపణల పర్వం ముదిరి, ఇరువర్గాల పోటాపోటీ ఆందోళనలు తారాస్థాయికి చేరుకున్నాయి. మంత్రి కొల్లు రవీంద్ర పై పేర్ని అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ తెలుగు మహిళలు బుధవారం పేర్ని నివాసం సమీపంలో చీపుళ్ళతో ఆందోళన చేస్తే, అందుకు ప్రతిగా వైసిపి మహిళా విభాగం గురువారం మంత్రి కొల్లు రవీంద్ర నివాసం సమీపంలో చీపుళ్ళతో ఆందోళన నిర్వహించారు. ఈనేపథ్యంలో వైసిపి శ్రేణుల ఆందోళనను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఆందోళనలో మచిలీపట్నం వైసీపీ మహిళ కార్పొరేటర్లు, మేయర్ వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాదివాడ మల్లికార్జునరావు (పూసల మల్లి) కుటుంబ సభ్యులను వైసిపి నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు పరామర్శించారు. మచిలీపట్నంలో నివాస ఉంటున్న మల్లికార్జునరావు అనారోగ్యంతో మరణించగా గురువారం మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో మల్లికార్జునరావు స్వగృహానికి వికాస్ బాబు వైసీపీ నాయకులతో కలిసి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుమారులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గరికపాటి వెంకట కష్ణారావు, నియోజకవర్గ యూత్ కన్వీనర్ చింతలపూడి బాలు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి-గన్నవరం : ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామానికి చెందిన ఈడే పవన్ కుమార్ (21) అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన గన్నవరం శివారు మర్లపాలెం ఫ్లైఓవర్ వద్ద గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పవన్ కుమార్ చిన్న అవుటపల్లి పెనమనేని సిద్ధార్థ ఆసుపత్రికి బైక్ మీద వచ్చి తన స్నేహితురాలిని తీసుకొని తిరిగి వెళుతున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయిందా?,మృతుడు తనకు తాను ఏదైనా వాహనాన్ని ఢీ కొట్టాడా? అన్న వివరాలు తెలియడం లేదు. బైక్ మీద వెనుక ఉన్న యువతికి తీవ్ర గాయాలకు గురై చికిత్స నిమిత్తం ఎక్కడికి వెళ్ళిందో తెలియడం లేదని పోలీసులు తెలిపారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి పరిశీలిస్తున్నట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు.

పురుగుమందు డబ్బాలు తనిఖీ చేస్తున్న విజిలెన్స్ డిఎస్‌పి

ఎరువుల దుకాణంలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి-గన్నవరం : అక్రమంగా ఎరువులు, పురుగు మందులు విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పి బంగారు రాజు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం గన్నవరంలోని నాగార్జున సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్ జనరల్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాకు రిజిస్టర్లు సక్రమంగా లేకపోవడాన్ని గమనించారు. ఎరువులు పురుగుమందుల నిల్వలు ఎక్కువగా ఉండడానికి గుర్తించారు. దీనితో రూ. 2.21 లక్షల విలువైన స్టాకును సీజ్ చేశారు. ఎరువులు, పురుగుమందులు ఎమ్మార్పీ ధరలకు విక్రయిస్తున్నారా లేదా అని పలువు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో బంగారు రాజు మాట్లాడుతూ రైతులకు సక్రమంగా ఎరువులు పురుగుమందులు అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం విజిలెన్స్ దాడులు చేయిస్తుందన్నారు. ఎరువుల షాపుల వ్యాపారులు చాలామంది సక్రమంగా స్టాక్ రిజిస్టర్లు మెయింటెన్ చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎ. డి. ఎ. చంద్రశేఖర్, గన్నవరం ఏవో పాల్గొన్నారు.

టిడ్కో కాలనీలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు వినతి

హోంమంత్రితో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలోని టిడ్కో కాలనీలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని హోం మంత్రి వంగలపూడి అనితను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. గురువారం మచిలీపట్నంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ శిక్షణ కేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను ఎమ్మెల్యే రాము మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కాలనీ, టిడ్కో కాలనీల్లో ప్రస్తుతం నివాసముంటున్న కుటుంబాలు, రానున్న రోజుల్లో పెరగనున్న కుటుంబాల నిష్పత్తి వివరాలను ఎమ్మెల్యే రాము హోంమంత్రి అనితకు వివరించారు. ఈ రెండు కాలనీల పరిధిలో మూడు పోలీస్ స్టేషన్లకు సరిపడా జనాభా రానున్న రోజుల్లో పెరుగుతారని, ప్రజల అవసరాలను దష్టిలో ఉంచుకొని నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము హోమ్ మినిస్టర్ అనితను కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని విన్నకోట గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణను ఎంపీడీవో ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపీడీవో ఎజేఎల్ నరసింహారావులు గురువారం పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ, రక్షిత మంచినీటి పథకం నిర్వహణ పరిశీలించి తగు సూచనలను చేశారు. ఇంటింటి నుండి తడి చెత్త పొడి చెత్త సేకరణ, క్లాప్ మిత్రులతో నమస్తే ప్రోగ్రాం నిర్వహణ , సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం గురించి వివరించారు.

సిపిఎస్ ఉద్యోగులందరికీ కాంట్రిబ్యూషన్ పెంచాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : ఐఎఎస్, ఐపిఎస్ అధికారులకే కాదు, రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగికి 10 శాతం నుంచి 14 శాతంకు కాంట్రిబ్యూషన్ పెంచాలని ఏపీ సి పి ఎస్ ఈ ఏ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణా జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేట్ అధ్యక్షులు. పేపేటి.సత్య ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి సిపిఎస్ ఉద్యోగులందరికీ కూడా 2019 ఏప్రిల్ 1 నుండి 10 శాతం నుండి 14 శాతం శాతానికి పెంచాలని, మెమో 57 పరిధిలోకి వచ్చే ఉద్యోగ లందరికి పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : మండలంలోని గోసాల గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరావలి గత నెల 14వ తేదీన మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులకు దేవభక్తుని చక్రవర్తి పది వేల రూపాయల ఆర్థిక సాయాన్ని గురువారం అందించారు. అలాగే గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెండు వేలరూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో సంగెపు శ్రీనివాసరావు, వైఎస్ఆర్ సిపి నాయకులు పోలవరపు రవి, అసిఫ్, భువనగిరి రమణమూర్తి, నక్కా వినోద్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లాలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన కొనసాగుతోంది. విజయవాడలో సమ్మె గురువారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. పారిశుధ్య కార్మికులతో కలిసి ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె నిర్వహించారు. దీంతో నగర వ్యాప్తంగా ఎక్కడ చెత్త కుప్పలు అక్కడే దర్శనమిస్తున్నాయి. పారిశుధ్య కార్మికులతో పాటు వందలాది మంది క్లాప్ ఆటో కార్మికులు కూడా గత రెండు రోజుల నుంచి సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఎపి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్ మాట్లాడుతూ శానిటేషన్ పనికి డివిజన్లలో ప్రైవేటు కార్మికులను ఏర్పాటు చేసి సమ్మెను విచ్ఛిన్నం చేయాలనుకోవడం తగదన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో సమ్మె చేస్తున్న కార్మికులను పనిలోకి రావాలని శానిటరీ ఇనిస్పెక్టర్లు, లీడ్ మేస్త్రీలు ఫోన్‌లు చేస్తూ బెదిరింపులకు దిగుతున్నారని, ఇటువంటి బెదిరింపులకు బెదిరేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి స్టీఫెన్‌బాబు, నాయకులు టి.తిరుపతమ్మ, వి.సాంబులు, కిషోర్, దుర్గారావు, వెంకట్రావు, చిన్న తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు

చిల్లకల్లులో...

తెలిపారు. మున్సిపల్ కార్మికులకు మధ్యంతర భృతి ఇవ్వాలని, పిఆర్సి కమిటీ వెంటనే నియమించాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, గత సమ్మె కాలపు ఒప్పందంలో భాగంగా గ్రాట్యూటీ చెల్లించాలని, ఎక్స్‌గ్రేషియా గ్రూప్ 10 లక్షలు ఇవ్వాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం కార్మికులు సమ్మె చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు డి.నరేంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు పారా ఎలకమ్మ, కంది రంగమ్మ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చిల్లకల్లు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 15 మంది కార్మికులకు ఏడు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్సిహెచ్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిల్లకల్లు పంచాయతీ కార్మికులు రెండు రోజులుగా చేస్తున్న సమ్మెకు శ్రీనివాస్, డివైఎఫ్ఐ జగ్గయ్యపేట మండల నాయకులు దంతాల నరేంద్ర, సిఐటియు జిల్లా నాయకులు బి.రాము మద్దతు తెలిపారు. ఏడు మాసాలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అధికారులు పంచాయతీలో ఆదాయం లేదని, ఆదాయం వచ్చే ప్రాంతాలు జగ్గయ్యపేట మున్సిపాలిటీలో కలిపారని, ప్రభుత్వం స్టాంప్ డ్యూటీ చెల్లించడం లేదని దాంతో వేతనాలు ఇవ్వలేకపోతున్నామని పేర్కొనడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తాళ్లూరి నాగలక్ష్మి, బత్తుల లక్ష్మి, బత్తుల నర్సమ్మ, గుంజ మైసమ్మ, రూపన కుమారి, పి విశ్రాంతమ్మ, రూపన కృష్ణ, రూపన పుల్లయ్య, కారపాటి వెంకటరత్నం, మాడుగుల చినవెంకయ్య, పి.ముత్తయ్య, ఆశావర్కర్ల యూనియన్ నాయకులు కె అరుణకుమారి, పి వరలక్ష్మీ కార్మికులకు మద్దతు తెలిపారు. **తిరువూరు:** సమస్యల పరిష్కారం కోసం తాము కూడా ఈ నెల 18 నుండి సమ్మెల కి వెళుతున్నట్లు పారిశు ధ్య కార్మికులు గురువారం తిరువూరు

విజయవాడలో...

నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ మనోజకు సమ్మె నోటీసు అందజేశారు. మరోక పక్క ఇంజినీరింగ్ విభాగం కార్మికులు చేస్తున్న సమ్మె ఐదో రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు సుప్రజ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి మున్సిపల్ ఇంజనీరింగ్ పారిశుధ్య కార్మికుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, షరతులు లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, పారిశుధ్య కార్మికుల యూనియన్ అధ్యక్షులు సిహెచ్.నాగరాజు, ఉపాధ్యక్షులు మారిపోగు నాగరాజు, కార్యదర్శి సురేష్, రమణ, కృష్ణవేణి, నరసరావు, నాయకులు మోహనరావు, శీను, వాళ్ల పావని, వెంకట రవమ్మ పాల్గొన్నారు.



తిరువూరులో...

రిటైర్డ్ స్టేషన్ మాస్టర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఏడో వేతన సంఘం సిఫారసులు అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఎమ్ఎసిపిఎస్‌ను ఇంప్లిమెంట్ చేయించాలని ఆలిండియా రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్ నాయకులు ఎంపీ కేశినేని శివనాథ్‌కు వినతి పత్రం అందజేశారు. అసోసియేషన్ జనరల్ సెక్రటరీ (సౌత్ సెంట్రల్) బైద్యనాథ్ షా ఆధ్వర్యంలో నాయకులు గురునానక్ కాలనీలో ఎంపిని కలిశారు. మోడిఫైడ్ అష్యూర్డ్ కేరియర్ ప్రోగ్రెషన్ స్కీమ్‌ను 2016 నుంచి కాకుండా 16-02-2018 నుంచి ఇంప్లిమెంట్ చేస్తున్నారని, ఇందువల్ల స్టేషన్ మాస్టర్స్‌కు చాలా నష్టం జరుగుతుందని, 2016 నుంచి ఇంప్లిమెంట్ చేస్తే స్టేషన్ మాస్టర్స్‌తో పాటు రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్‌కు చాలా ప్రయోజనంగా ఉంటుందని తెలిపారు. దీనిపై ఎంపి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చలపతిరావు, ఎం.సాంబిరెడ్డి, శాస్త్రి, ఎం.శేషసాయి పాల్గొన్నారు.

తిరుపతమ్మకు ఆషాఢం సారె

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి గురువారం ఆషాఢ మాసం సందర్భంగా దేవస్థాన ఉద్యోగులు, సిబ్బంది సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ రమ, సూపరింటెండెంట్ రాజు, చైర్మన్ జంగాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రతి విద్యార్థి యూనిఫామ్ ధరించి పాఠశాలకు సకాలంలో రావాలని మండల విద్యాశాఖ అధికారి రవీందర్ నాయక్ అన్నారు గురువారం పెనుగంచిప్రోలు మండలం అనుగండ్లపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల అకడమిక్ సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థి మిత్ర కిట్స్ బయోమెట్రిక్ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శెట్టిపోగు రాము, సిఆర్‌పి బాబు, వంట ఏజెన్సీ కొమ్ముకూరి కుమారి, మరియమ్మ, ఆయా శాంతమ్మ పాల్గొన్నారు.

కళ్లజోళ్లు అందజేత

ప్రజాశక్తి-వత్సవాయి: జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో బండిపాలెం, గోపినేనిపాలెం, గ్రామాల్లో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో భాగంగా 40 రోజుల క్రితం శుక్లముల ఆపరేషన్ చేయబడిన 70 మందికి కళ్లజోళ్లు అందజేశారు. శంకర్ నేత్రాలయం విజయవాడ డాక్టర్లచే ఈ వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. 25 మంది కొత్తవారికి కూడా గురువారం కంటి పరీక్షలు నిర్వహించిన 11 మందికి కళ్లజోళ్లు అందజేయనున్నట్లు ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు తెలిపారు.

పిఎన్‌బి ఆధ్వర్యంలో మెగా లోన్ మేళా

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆధ్వర్యంలో పోరంకిలోని ద్వారకా రెసిడెన్సీలో గురువారం మెగా రిటైల్ లోన్ మేళా నిర్వహించారు. ఈ మేళాను బ్యాంకు జనరల్ మేనేజర్ వి.నీలిమ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ అతి తక్కువ వడ్డీ రేట్లకు సులభతరమైన గృహ, వాహన, ఆస్తి, తనఖా, విద్యా, బంగారు ఆభరణాల రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ ఆన్లైన్ యాప్ ద్వారా కూడా రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ రుణాలు మంజూరు చేసిన రుణ గ్రహీతలకు పత్రాలను

అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామనాథం, భిక్షపతి, పలువురు బ్యాంకు అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

రూ.5.92 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎట్టకేలకు కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అధ్యక్షతన గురువారం మొదటి కౌన్సిల్ సమావేశం జరిగింది. మున్సిపాలిటీ కౌన్సిల్ హాలును మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ప్రారంభించారు.కొండపల్లి మున్సిపాలిటీ ప్రథమ చైర్మన్‌గా సమావేశాన్ని నిర్వహించబోతున్న సందర్భంగా చెన్నుబోయిన చిట్టిబాబుకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంపాల సీతారామయ్య, జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జి అక్కల గాంధీ అభినందనలు తెలిపారు. అనంతరం కొండపల్లి మున్సిపాలిటీ ప్రథమ కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి 29 మంది సభ్యులు కాగా నలుగురు గైర్హాజరు అయ్యారు. ఈ సమావేశంలో రు.5.92 కోట్ల అభివృద్ధి పనులకు సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. ప్రథమ సమావేశం కావడంతో ఎజెండా పత్రాలను టేబుల్ ఎజెండాగా సభ్యులకు గురువారం అందజేశారు. ఎజెండాలోని అంశాలపై చర్చించాలని వైసిపి కౌన్సిలర్ గుంజ శ్రీనివాసు కోరారు. అందుకు చైర్మన్

చెన్నుబోయిన చిట్టిబాబు ఎజెండాపై చర్చ జరపాలా వద్దా అని సభ్యుల అభిప్రాయాన్ని కోరారు. అందుకు 19 మంది కౌన్సిలర్లు ఎజెండాను ఆమోదించామని, చర్చ అవసరం లేదని చేతులు ఎత్తారు. వచ్చే సమావేశంలో ప్రతి అంశంపై చర్చిద్దామని చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు సభను నిరవధికంగా వాయిదా వేశారు. తొలుత ఇబ్రహీంపట్నం రింగు సెంటర్ నుండి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంపాల సీతారామయ్య కొండపల్లి మున్సిపాలిటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

45 మందికి జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ

నగరంలోని 2వ, 4వ ట్రాఫిక్ పోలీసులు గురువారం మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఆరవ అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి లెనిన్‌బాబు మొత్తం 45 మందిలో 12 మందికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున, మిగిలిన 33 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారు. నిత్యం ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు తెలిపారు.

చెరువులో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-మైలవరం

ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మరుసుమల్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన జెట్టి శివకృష్ణ (16) పశువులను మేతకు తోలుకు వెళ్లాడు. పశువులు మేత మేస్తూ నీటి కోసం చెరువులోకి దిగాయి. చెరువులోని పశువులు ఎంతవరకు ఒడ్డుకు రాకపోవడంతో గేదెలను తోలేందుకు చెరువులోకి దిగి ప్రమాదవశాత్తు మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైతులకు మెరుగైన సేవలు

- గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షురాలు కాసర్నేని పద్మప్రియ

ప్రజాశక్తి-గన్నవరం : సంకల్పం, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని గన్నవరం పిఏసిఎస్ అధ్యక్షురాలు కాసర్నేని పద్మప్రియ చెప్పారు. గన్నవరం సొసైటీ అధ్యక్షురాలుగా ఆమె గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మాజీ అధ్యక్షులు కాసర్నేని వెంకట పాండురంగారావు (రంగ బాబు) సహకారంతో రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ సొసైటీని అభివద్ధి బాటలో పరుగు పెట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే మంచి మనసుతో తనకు మరోసారి సొసైటీ అధ్యక్షులు గా అవకాశం ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆయన ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని రైతులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా సొసైటీ ప్రతిష్టను నలుదిశలా ఇనుమడింప చేస్తామని చెప్పారు. మరిన్ని వివరాలు చెబుతూ గన్నవరం పిఏసిఎస్ రూ.1. 20 కోట్ల రూపాయల లాభంతో ముందుకు దూసుకు వెళు తోందని, ఎందరో యోధాన యోధులు అధ్యక్షులుగా పనిచేసిన చరిత్ర దీనికి ఉందని, అందులో కాసర్నేని వెంకట పాండురంగారావు (రంగబాబు) ఒకరిని చెప్పడంలో అతి శయోక్తి లేదన్నారు. రాబోయే రెండేళ్ల కాలంలో సొసైటీ లాభాన్ని మూడు కోట్లకు తీసుకువెళ్లాలనే లక్ష్యం పెట్టుకున్నామన్నారు. సొసైటీ సీఈఓ గుండపనేని కష్ణవేణి, సిబ్బంది సహకారం మెండుగా ఉందని ఆమె చెప్పారు. కొత్త సభ్యులుగా పొన్నం మధుసూదన రావు, వీర్ల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉత్తర్వులు అందుకుంటున్న పద్మప్రియ

ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎంఎల్ఎ బోడే ప్రసాద్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఉయ్యూరు : రైతుసంక్షేమం, అభివద్ధికోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పెదఓగిరాల ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్మ న్ మున్నంగి శ్రీనివాసరెడ్డి, డైరెక్లర్లు ఓదూరి సాంబశివరావు, మార్గాని శివకుమారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశములో మాట్లా డుతూ, గత ఖరీఫ్ సీజన్లో రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మిన రైతులకు ప్ర భుత్వం సకాలంలో సొమ్ము చెల్లించిందన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్, సర్పంచ్ త్రిపురం శ్రీలక్ష్మి. ఆకునూరు సర్పంచ్ గోలి వసంత కుమార్, జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, పాల్గొన్నారు.

వంట కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులకు గత పెండింగ్‌లో ఉన్న వేతనాలు,ఖర్చులను వెంటనే చెల్లించాలని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అధికారులను కోరారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర శిక్ష ఎస్ పి బి శ్రీనివాసరావు, విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజులను కలసి ప్రభుత్వ వంట కార్మికుల పరిస్థితులను వివరించినట్లు తెలిపారు.

తెన్నేరు పిఎసిఎస్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం తెన్నేరు పిఏసిఎస్ అధ్యక్షులుగా గద్దె నాగేశ్వరావు, డైరెక్టర్లుగా సూరపనేని మురళీ (మారేడుమాక), కొండవీటి శ్రీనులు గురువారం ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మిల సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో యార్డు చైర్మన్ అన్నే ధనయ్య, మాజీ జడ్పీటీసీ గొంది శివరామకృష్ణ, కీలక నేత తుమ్మలపల్లి హరికష్ణ, సర్పంచ్‌లు జుజ్జవరపు ఏలీషా (తెన్నేరు), ఆదర్శకుమార్ (మారేడుమాక) స్థానిక నేత యార్లగడ్డ రాజా కుటుంబరావు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న పాలకవర్గ డైరెక్టర్లు

రోడ్డు పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఉపాధ్యాయ నగర్ పక్క ఉన్న కాలనీ హరిజనవాడలో సి ఎస్ ఐ చర్చి ఎదురుగా జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను గురువారం గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గన్నవరం పంచాయతీ అభివద్ధి వైపుకు అడుగులు వేస్తోందన్నారు. దళితవాడలో మొత్తం సిమెంట్ రోడ్లు వేయడానికి కషి చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే పాత గన్నవరం శ్రీనగర్ కాలనీ, విద్యానగర్ ఉపాధ్యాయ నగర్ ఏరియాలో, రాయ నగర్ లో సిమెంట్ రోడ్లు పక్కా డ్రైనేజీలు నిర్మాణం చేశామన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పంచాయతీ అధికారుల సహకారం పూర్తిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికలు పాల్గొన్నారు.

బురదమయంగా రహదారులు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చల్లపల్లి, నారాయణరావు, నగర్ కాలనీ వాసులు రహదారులు బురదమయంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. వాటర్ ట్యాంక్ పైప్ లైన్ వర్క్ పేరుతో వేసవికాలంలో చేయవలసిన పనులను వర్షాకాలంలో చేయటం వల్ల ప్రధాన రహదారులన్నీ బురదమయంగా మారాయి. తాజాగా కురుస్తున్న వర్షాలకు రహదారి అధ్వానంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. దీంతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. స్కూల్ కి వెళ్ళవలసిన చిన్న పిల్లలు బురదలో జారీ కిందపడి తీవ్ర అవస్తులు పడుతున్నారు.. రోడ్లపైకి రావాలంటే బురదలో జారి పడిపోతున్నారు. అధికారుల దష్టికి తీసుకువెళ్లిన ఇంతవరకు ఎవరు పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. గత నెల రోజుల గా ఇదే పరిస్థితి ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

'అక్షర ఆంధ్ర'ను విజయవంతం చేయండి : డిఆర్ఒ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నూరు శాతం అక్షరాస్యత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ రూపొందించిన అక్షరాస్యత కార్యక్రమం 'ఉల్లాస్'-02 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం కృష్ణాజిల్లాలో అమలుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి కె. చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ ఆదేశముల మేరకు జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం గురువారం జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో లబ్ధిదారులు, పనికి ఆహార పథకం లబ్ధిదారులు, ప్రభుత్వ, జడ్పి, ఎంపీపీ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఆయాలు, వంటవారు, హెల్పర్లు, రాత్రి కాపలాదారులు, అంగన్వాడి హెల్పర్లలు, పరిశుద్య కార్మికులకు, నియో లీటరేట్స్ కొంత చదువు కలిగి ఉన్నప్పటికీ మరచిపోయినవారిని ఈ కార్యక్రమం కింద లబ్ధిదారులుగా గుర్తించి అక్షరాస్యత కల్పించుటకు ఉద్దేశించిన కార్యక్రమం అన్నారు. 2025-26లో జిల్లాలో మొత్తం 73,237 మంది నిరక్షరాసులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని అధిగమిం చాలని కోరారు. జిల్లాలో 25 రూరల్ మండలాల్లో ప్రతి మండలంలో 2,300 మందిని, మచిలీపట్నం కార్పొరేషన్ పరిదిలో 3,700 మందిని, మిగిలిన 4 మున్సిపాలిటీలలో 2300 మంది నిరక్షరాసులను గుర్తించారని, అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ఈఓ యస్. విజయలక్ష్మి, డిఆర్‌డిఏ డిపిఎం మధుసూదనరావు, మెప్మా సిఓ టి. శ్రీని వాస్, డ్వామా ఏపిడి పి. రామమోహన రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఆర్ఒ కె. చంద్రశేఖరరావు

గన్నవరం కోర్టుకు వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : కోర్టు కండిషన్స్ బెయిల్ షరతుల మేరకు గురువారం గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు వైసిపి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ హాజరయ్యారు. అంతకుముందు అభిమానులు కోర్టు వద్దకు వచ్చి ఆయన కలిసి పలకరించారు. వంశీ ఆరోగ్యం బాగుండాలని పాతపాడు గ్రామానికి చెందిన ఈదా కోటిరెడ్డి ప్రత్యేకంగా తిరుపతి వెళ్లి కోర్టు వద్ద ప్రసాదం ఇచ్చారు.

కోర్టు వద్ద వల్లభనేని వంశీ

తులసిరత్నంకు పలువురు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : వితరణశీలి, ఆధ్యాత్మికవేత్త తులసిరత్నం సేవా భావం స్ఫూర్తిదాయకమని పలువురు అన్నారు. తులసిరత్నం ఇటీవల మరణించగా గురువారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఆమె సంస్మరణ కార్యక్రమాలు జరిగాయి. పలువురు తులశీ రత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 102 సంవత్సరాలు జీవించిన పరిపూర్ణ మాతృమూర్తి అని, పీహెచ్సి నిర్మాణానికి ఉచితంగా స్థలం మిచ్చిన సేవ మూర్తి అని కొనియాడారు. మొక్కలు పెంపకాన్ని ప్రోత్సహించేలా, సంస్మరణ కార్యక్రమానికి వచ్చిన ప్రతిఒక్కరికి బహుమతులకు బదులుగా మొక్కలు పంచిపెట్టి సరికొత్త సాంప్రదాయాన్ని ఆమె కుమారుడు, జిల్లా మాజీ రవాణా శాఖ అధికారి నాదెళ్ల శివ రామకష్ణ శ్రీకారం చుట్టారు. మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్ బాబు, కుటుంబ సభ్యులు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, కె. బాబురావు, మేడేపల్లి వెంకటేశ్వరరావు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



చైర్మన్, వైస్ చైర్మన్‌లను అభినందిస్తున్న ఎంఎల్ఎ

నూతన పాలక మండలికి అభినందనలు

ప్రజాశక్తి- నాగాయలంక : మండలంలో గల మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగిన దివి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా కొల్లూరి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ గా రాజనాల వీరబాబు, అలాగే మార్కెట్ యార్డ్ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారిని ఎంఎల్ఏ అభినందించారు. ఈకార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఫిజియోథెరఫీ క్యాంపు ను గురువారం నిర్వహించారు. సమగ్ర శిక్ష ఏపీవో, ఇంచార్జ్ సహిత విద్యా సమన్వయకర్త కళ్ళేపల్లి ఏడుకొండలు క్యాంపు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏ విద్యార్థి కైతే ఫిజియోథెరపీ అవసరం ఉంటుందో వారికి ఫిజియోథెరఫీ చేయించడం వలన ఉపశమనం కలిగి తిరిగి మామూలు పరిస్థితికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి గురువారం మచిలీపట్నం భవిత సెంటర్‌లో జరిగే ఈ క్యాంపును అవసరం ఉన్న తల్లిదండ్రులు వినియోగించుకోవాలని తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ నాగ మల్లేశ్వరరావు, సహిత విద్యా రిసోర్స్ పర్సన్‌లు స్వాతి, రాధ, పాల్గొన్నారు.

రైతు బజార్లలో ప్లాస్టిక్ బ్యాగులు నిషేధం : జెసి

ప్రజాశక్తి-విజయవాడ

రైతు బజార్లలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయడంతో పాటు వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అధికారులను ఆదేశించారు. నగరంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం మార్కెటింగ్, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులతో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతు పండించిన పంటను నేరుగా వినియోగదారులకు రైతు బజార్ల ద్వారా అమ్మకాలు నిర్వహించి రైతులు, వినియోగదారులకు మేలు జరిగేలా రైతు బజార్ల వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అర్బన్ లో తొమ్మిది, రూరల్ లో ఆరు మొత్తంగా 15 రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు తక్కువ ధరకే కూరగాయలు, నిత్యావసర వస్తువులను అందుబాటులో

ఉంచామన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని రైతు బజార్లలో కచ్చితంగా అమలు చేయాలన్నారు. వ్యాపారాలు నిర్వహించే రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు కలిగి ఉండాలన్నారు. వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.రైతు బజార్లో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేది లేదన్నారు. ఉదయం ఆరు గంటలకే అన్ని రైతు బజార్లలో ఎస్టేట్ అధికారులు విధులలో ఉండి ధరల పట్టికను సిద్ధంగా ఉంచాలన్నారు. మార్కెటింగ్ శాఖ నిర్ణయించిన ధరలకే రైతు బజార్లలో అమ్మకాలు నిర్వహించేలా ఎస్టేట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పరిసరాలను, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ శానిటేషన్ ను మెరుగుపరచాలన్నారు. రైతు బజార్ల ప్రక్షాళనకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విధులలో అలసత్వం వహించిన, ఫిర్యాదులు వచ్చిన సహించేది లేదని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా ఎస్టేట్ అధికారులను హెచ్చరించారు. సమావేశంలో మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు బి. రాజబాబు, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు ఉన్నారు.

వత్సవాయిలో జోరు వాన

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయిలో గురువారం సాయంత్రం కురిసిన జోరు వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాగులు, డొంకల, డ్రైనేజీలు పొర్లి ప్రవహించాయి. పొలాల్లో నీరు

నిలిచిపోయాయి. గత రెండు మూడు రోజుల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా కావడంతో ప్రజలు అల్లాడిపోయారు. కూలీలు సైతం పనులు చేయలేక చెట్ల కింద సేద తీర్చుకున్నారు. గురువారం సాయంత్రం కురిసిన వర్షాలకు వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్నారు. పొలాల్లో పత్తి చెట్లు వడబడి ఎండిపోవడంతో వర్షం కోసం రైతుల ఎదురు చూశారు. సాయంత్రం వర్షం పడటంతో మొక్కలకు జీవం పోసినట్లుగా ఉందని రైతులు అంటున్నారు. ఈదురు గాలులకు పత్తి మొక్కలు విరిగిపోయాయి. పొలాల్లో నీరు నిలబడిపోయాయి.

చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: సిఎం సహాయ నిధి చెక్కులను 25 మంది లబ్ధిదారులకు నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య అందజేశారు. సీఎం సహాయ నిధి పథకం ద్వారా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులకు వైద్యం, విద్య మరియు ఇతర అత్యవసర అవసరాల కోసం ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు.

ఆషాఢం సారె

ప్రజాశక్తి-నందిగామ: పట్టణంలోని సీఎం రోడ్డు భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆషాడ మాస సారె కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, సత్యసాయి సమితి కన్వీనర్ ఉప్పుటూరి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

19న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

ప్రజాశక్తి-విజయవాడ: ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి, సకల ప్రాణకోటి మనుగడుకు పెను ముప్పు ఉందని.. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్‌కు ఫుల్‌స్టాప్ పెట్టి, ఆహ్లాదకర వాతావరణాన్ని భావితరాలకు వారసత్వంగా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఈ మహత్తర లక్ష్య సాధనకు ఈ నెల 19న రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం ఇతివత్తంతో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్.. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రతో పాటు వివిధ ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి నెలా మూడో శనివారం ప్రత్యేక థీమ్‌తో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్‌తో కార్యక్రమాలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. కలెక్టర మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గ్లాస్ బాటిల్స్, క్లాత్ బ్యాగ్స్, పేపర్ ప్యాకింగ్ వంటి వాటిని ప్రోత్సహించాలన్నారు. రైతు బజార్లు, అన్ని రకాల దుకాణాల్లోనూ పాలిథీన్ సంచులు ఉపయోగించకుండా పటిష్ట పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థల్లో ఎకో క్లబ్‌లను క్రియాశీలం చేసి ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌లుగా తీర్చిదిద్దేలా ప్రోత్సహించాలన్నారరు. సమావేశంలో డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రతి గ్రామానికి మంచి పాలన, ప్రతి ఇంటికి సంక్షేమం తీసుకెళ్లాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పమని, సుపరిపాలన కార్యక్రమం ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని ఎమ్మెల్యే శ్రీరాం (తాతయ్య) పేర్కొన్నారు. మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఇంటింటికి 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, యానాల గోపీచంద్, గద్దె రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ తొమ్మిదో వార్డు ముక్కపాటి కాలనీలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని స్థానిక ప్రజలతో సమావేశమై ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు. కంచల గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు వీరంకి శ్రీవీరాస్వామిన్, రామిరెడ్డి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు తదితరులు పర్యటించారు.

ఇండెన్ గ్యాస్ ఏజెన్సీలో తనిఖీలు

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరులోని శ్రీరఘు ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ ను, చింతలపాడు గ్రామంలో ఫెర్టిలైజర్స్ షాప్‌ను ఆర్డీవో కె.మాధురి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్యాస్ ఏజెన్సీలో తనిఖీ చేసిన ఆమె రికార్డులు, గ్యాస్ బండల నిల్వ డిస్ట్రిబ్యూ ట్ చేసిన కనెక్షన్ల వివరాలను పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా గ్యాస్ పంపిణీ చేయాలని మేనేజర్ గంజా కృష్ణ మోహన్ ను ఆదేశించారు. చింతల పాడు శ్రీ ఆంజనేయ మెన్యూర్స్ అండ్ జనరల్ మర్చంట్ ఎరువుల దుకాణాన్ని ఏవో పద్మతో కలిసి తనిఖీ చేసిన ఆమె స్టాక్ వివరాలు, రికార్డు లు పరిశీలించారు. రైతులకు నిబంధనల మేరకు ఎరువులు సరఫరా చేయాలని, కొనుగోలుదారు లకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. అధిక ధరలకు ఎరువుల అమ్మకాలు జరిపినా, నకిలీ విత్తనాలు, ఎరువులు పురుగు మందులు రైతులకు విక్రయించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు మృతి

ప్రజాశక్తి-వత్సవాయి

మండలంలోని తాళ్లూరు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు నలజాల వెంకటేశ్వర్లు (చిన్నబ్బాయి) (80) గురువారం మృతిచెందారు. ఆయన పది రోజుల క్రితం మధిర పట్టణానికి వెళ్లగా కళ్లు తిరిగి కింద పడటంతో తలకు బలమైన గాయమైంది. హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందతూ తిరిగి స్వగ్రామానికి రాగా గురువారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వెంకటేశ్వర్లు కొంతకాలం రేషన్ డీలర్‌గా కూడా పని చేశారు. వెంకటేశ్వర్లు మృతదేహాన్ని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు గుత్తా శంకర్రావు, మాజీ ఎంపీపీ రోప్లా నాయక్, బొల్లా రామకృష్ణ, నంబూరి రవి, జాన్‌మియా, సర్పంచ్ భద్రాచలం, బలం నరసింహారావు, బోసెట్టి బ్రహ్మం, వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, బాణావతి కృష్ణ, రెడ్డి నాయక్, జనసేన పార్టీ నాయకులు భూక్య రాజా నాయక్ తదితరులు సందర్శించి నివాళు లర్పించారు.

ఫినో పేమెంట్స్ బ్యాంక్ గతి ఖాతా ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

బ్యాంకింగ్‌ను సులభంగా, సరళంగా, సౌకర్యవంతంగా మారుస్తూ పినో పేమెంట్ బ్యాంక్ ఇప్పుడు కొత్త బ్యాంక్ ఖాతా తెరవగానే కస్టమర్లు తక్షణమే లావాదేవీలు చేయగలిగేలా దృష్టి పెట్టిందని బ్యాంకు ప్రతినిధి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లక్ష్యంతో ఫినో పేమెంట్స్ బ్యాంకు "గతి" అనే కొత్త సేవింగ్స్ అకౌంట్‌ను విడుదల చేసింది అని తెలిపారు, ఇది చాలా భారతీయ భాషల్లో 'వేగం' లేదా గతి అనే అర్థం కలిగి ఉందన్నారు. ఈ ప్రోడక్ట్ ప్రత్యేకంగా డిజిటల్ వేదికలను ఉపయోగించి బ్యాంకింగ్ సేవలను ఆర్థికంగా పొందాలనుకునే కస్టమర్ల అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది అని తెలిపారు. భారత్‌లో డిజిటలైజేషన్ వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో, ఈ కస్టమర్ సెగ్మెంట్ ఫిజిటల్ (ఫిజికల్ ప్లస్ డిజిటల్) నుండి పూర్తిగా డిజిటల్‌కు మారడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ జీరో బ్యాలెన్స్ గతి ఖాతాను ఈ కేవైసీ ఆధారంగా తక్షణమే ఓపెన్ చేయవచ్చని, ఖాతా ఓపెనింగ్‌కు ఒక్కసారి రూ.100 మాత్రమే ఫీజు పడుతుందని తెలిపారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తిరువూరు: ఇటీవల మరణించిన శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘ సభ్యుడు చెన్నోజు సుబ్బాచారి కుటుంబానికి సంఘ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. గురువారం సుబ్బాచారి కుటుంబా న్ని పరామర్శించిన స్వర్ణకార సంఘ సభ్యులు వారు సేకరించిన రూ.40,200 నగదు మొత్తాన్ని మతుని కుమారుడు నవీన్ కుమార్ మోహనాచారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం తిరువూరు పట్టణ, మండల అధ్యక్షులు గంటల కృష్ణారావు, కార్యదర్శి తాటికొండ రామయ్యాచారి, వైస్ ప్రెసిడెంట్ కూరేళ్ల సత్యనారాయణ చారి, కోశాధికారి వల్లబోజు రాజేష్ పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-తిరువూరు: సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ, శాస్త్రీయ దక్పదాన్ని పెంపొందించే విధంగా కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదిక (జెవివి)లో సభ్యులుగా చేరాలని విస్సన్నపేట మండలం,వేమిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెదపాగా రవిబాబు పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదులో భాగంగా జెవివి మండల అధ్యక్షులు ఎం.జి.నా గేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె. రామారావులతో కలసి ఆయన గురువారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీ ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పులగం రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సామ్‌సంగ్ డేస్ సేల్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రత్యేకంగా సామ్‌సంగ్.కామ్, సామ్‌సంగ్ షాప్ యాప్, సామ్‌సంగ్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌లలో సామ్‌సంగ్ డేస్ సేల్‌ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె.హరిబాబు తెలిపారు. ఎంజీ రోడ్డులోని శాంసంగ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ ్అద్భుత ఆఫర్లు అందిస్తుందన్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ క్యాంపెయిన్ ఈ నెల 18 వరకు కొనసాగనుందని తెలిపారు. ఇది కస్టమర్లకు ఉత్తమ ఆఫర్‌లు, ప్రత్యేకమైన ఎక్స్ఛేంజ్ డీల్స్, నిజంగా అసమానమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంన్నారు. ఈ సంవత్సరం సామ్‌సంగ్ డేస్ స్మార్ట్‌ఫోన్‌ల నుండి టీవీలు, టాబ్లెట్‌లు, రిఫ్రిజిరేటర్లు, ల్యాప్‌టాప్‌లు, వాషింగ్ మెషీన్‌ల వరకు సామ్‌సంగ్ అత్యాధునిక ఏఐ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి పెడుతుందని తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-నందిగామ

మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ వంటి సమస్యలపై అవగాహన ఉండాలని నందిగామ ఎస్సై అభిమన్యు పేర్కొన్నారు. చైతన్య ఏసి కళాశాల క్యాంపస్‌లో మహిళ భద్రత, శక్తి యాప్ వాడకంపై, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు 112 లేదా శక్తి యాప్ ద్వారా సత్వరంగా పోలీసులను సంప్రదించగలిగే విధానం, లొకేషన్ ఆధారంగా స్పందన వ్యవస్థ ఎలా పనిచేస్తుందో వివరించారు. విద్యాసంస్థల పరిధిలో జరిగే వేధింపులకు పోలీసులు ఎలా స్పందిస్తారో, బాధితులు ఎలా ఫిర్యాదు చేయాలో వివరించారు. యువతను టార్గెట్ చేస్తూ పెరిగిపోతున్న మాదకద్రవ్య దుర్వినియోగం, భవిష్యత్తుపై దుష్ప్రభావాలు గురించి చక్కటి అవగాహన కల్పించారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అభిమన్యు

మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్

పులిగడ్డ అభివృద్ధికి సహకరించాలి : సర్పంచ్

ప్రజాశక్తి-అవనిగడ్డ : పులిగడ్డ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు గ్రామ ప్రజల సహాయ సహకారాలు అందించాలని గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ తెలిపారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ విజయకుమార్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వెలుగు ఏపీఎం శ్రీనివాస్ పాల్గొని చిన్న తరహా పెద్ద తరహా పరిశ్రమల గురించి సబ్సిడీల గురించి వివరిం చారు. ప్రతి ఒక్కరూ వీటిని వినియోగించుకోవాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివద్ధిలో ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నా తమ దష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించే విధంగా చూస్తామని కోరారు. గ్రామ కార్యదర్శి అనిత, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు

పవిత్రోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి గురువారం నుండి ఆదివారం వరకు పవిత్రోత్సవ సహిత ఆషాడ కత్తిక (ఆడికత్తిక) మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల సంయుక్త కమిషనర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. వచ్చే ఆదివారం స్వామివారి జన్మనక్షత్రం ఆషాడ కత్తిక మహోత్సవము అత్యంత వైభోవోపేతముగా భక్తజన సందోహం నడుమ కన్నుల పండగగా జరుగుతుందని ప్రధాన అర్చకులు తెలిపారు. పవిత్రోత్సవ సహిత ఆషాడ కత్తిక (ఆడికత్తిక) మహోత్సవంలో భాగంగా మొదటి రోజు ఆషాడ బహుళ సప్తమి గురువారం డిప్యూటీ కమిషనర్ పూజలు ప్రారంభించారు.

అనుమతుల్లేకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు యత్నం

విజయవాడరూరల్: విజయవాడ రూరల్ మండలం నున్నలో గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా, విద్యుత్‌శాఖ అధికారులకు తెలియకుండా మురుగునీటి కాల్వపై అనధికారికంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక చెరువు సెంటర్ నుంచి లైబ్రరీకి వెళ్లే రోడ్డులో రామాలయం సమీపంలో రోడ్డు పక్కనే డ్రెన్‌పై అక్రమంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేందుకు కొందరు దిమ్మెను నిర్మించారు. రోడ్డు పక్కనే రామాలయం వంట షెడ్, మరో ఇంటికి ఆనుకుని దీనిని ఏర్పాటు చేయనుడటంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు వాపోతున్నారు. లో ఓల్టేజ్ సమస్య నెపంతో ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించడం గమనార్హం. అయితే, ఈ విషయం అటు గ్రామ పంచాయతీ అధికారులకుగానీ, విద్యుత్‌శాఖ అధికారు లకుగానీ తెలియకపోవడం గమనార్హం. ఇదిలావుండగా, ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచాలేగానీ, మరో దానిని ఏర్పాటు చేయడం సరికాదని నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ఢిల్లీ వెంకటేశ్వరరావు అన్నారు. ఈ విషయంపై నున్న విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ శివారెడ్డిని వివరణ కోరగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటునకు దిమ్మె నిర్మించిన విషయం తమకు తెలియదని, అసలు అందుకు తామేమీ అనుమతి ఇవ్వలేదన్నారు.

అనుమతుల్లేకుండా నిర్మిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్

వందశాతం పన్నులు వసూలు చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పురపాలక సంఘం పరిధిలోని పన్ను బకాయిలు గుర్తించి వసూళ్ళు పూర్తిస్థాయిలో జరిగేటట్లు పర్యవేక్షించాలని గుడివాడ మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ అధికారులను ఆదేశించారు. గుడివాడ పురపాలక సంఘ సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులతో రివ్యూ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మనోహర్ మాట్లాడుతూ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ ఆఫీసర్, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలతో అండర్ అస్సెస్డ్, అన్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి చార్జీలు వసూళ్ళను వేగవంతం చేసి వందశాతం పన్నుల వసూలు చేయాలన్నారు. అలాగే పట్టణంలో ఉన్న అన్ని అసెస్మెంట్‌లు సర్వే చేసి తక్కువగా పన్ను పడుతున్న వాటిని గుర్తించి పన్ను సవరణలు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 సర్వే మీద కీలక సూచనలు ఇచ్చారు. పట్టణంలో ఉన్న అన్ని వార్డు సచివాలయాలలో వార్డు సభలు ఏర్పాటు చేసి అర్హులను బంగారు కుటుంబాలుగా గుర్తించి ఆ కుటుంబాలకు మార్గదర్శులను జత పరచాలని కమిషనర్ ఆదేశించారు.

మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్ మనోహర్

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : వాహన చోదకులు రోడ్డు భద్రతపై వాహనాల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి మురళీధర్ సూచించారు. ఎస్‌విఎల్ క్రాంతి కళాశాలలో గురువారం రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మురళీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు రోడ్డుపై సిగ్నల్స్ ను పాటించడంతోపాటు అందుకు కావలసిన లైసెన్సులు డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు కలిగి ఉండటం గాని వాహనాలు నడపడం గాని చేయరాదని, విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన ఇబ్బందులు కూడా ఎదుర్కోవలసి ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత గురించి వాటి నివారణ గురించి అవగాహన కలిగి ఉండాలని మురళీధర్ సూచించారు. ఈ సందర్భంగా రవాణా అధికారిని కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు పాల్గొన్నారు

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రముఖ సీనియర్ న్యాయవాది, వైసిపి యువనేత బడే గౌతం తండ్రి బడే వెంకట శేషగిరిరావు జన్మదిన వేడుకలు అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయం వద్ద శేషగిరిరావు చేత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ నీటి సంఘాల అధ్యక్షులు వర్రే బసవరావు శేషగిరిరావును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ పున్నయ్య చౌదరి, అద్దంకి శేషు, యువ న్యాయవాది ఎం ఆదిత్య, జితేంద్ర పాల్గొన్నారు

వర్షానికి రోడ్లు జలమయం

ప్రజాశక్తి-మోపిదేవి : గురువారం సాయంత్రం మోపిదేవి మండలంలో కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమ య్యాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికి రోడ్లు మునిగి పోతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోపిదేవిలో ప్రధానంగా గ్రామ సచివాలయం, కేడీసీసీ బ్యాంకు ఉన్న రోడ్డు ప్రతిరోజు నిత్యం రద్దీగా ఉండే సిమెంట్ రహదారి వర్షానికి నీట మునగడంతో సర్పంచి నందిగం మేరీ రాణి కార్యదర్శి మల్లేశ్వరరావు పర్యవేక్షణలో పారిశుధ్య సిబ్బందిచే వర్షపు నీరు తరలించే కార్యక్రమాలు చేపట్టారు.

ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : రూ. 25 లక్షల 65 వేలతో నిర్మించిన నూతన ట్రాన్స్ఫార్లను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా గురువారం ప్రారంభించారు. స్థానిక లైన్ బజార్లోని పిఎసిఎస్ కార్యాలయం వద్ద, రజకపేట, ముస్లింస్ ఏరియా ప్రాంతంలో మూడు నూతన ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించి ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయడంతో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో ఆయన టిడిపి నాయకులతో ఇంటింటికి తిరిగి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో బీసీ చైతన్య సదస్సు అనే కార్యక్రమం నిర్వహించారు. గుడివాడలో ఉప్పాల హారిక పై జరిగిన దాడిని వైసీపీ నాయకులు కావాలని కుట్ర కోణంలోకి తీసుకు వెళుతున్నారని అన్నారు. బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి, మండల టిడిపి అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్, జిల్లా మాజీ తెలుగు యువత అధ్యక్షుడు రామినేని వెంకట కుటుంబ నరసింహారావు(కుటుంబయ్య), టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వీరంకి పరుశురాం పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

హోంమంత్రికి స్వాగతం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత మచిలీపట్నంలో పోలీస్ శిక్షణ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన సందర్భంగా గురువారం మచిలీపట్నం ముఖద్వారం మూడు స్తంభాల సెంటర్లో జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. మచిలీపట్నం నగర జనసేన పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు నేతత్వంలో జనసైనికులు హెూం మంత్రిని దుశ్శాలువులతో పూలమాలలతో సత్కరించారు.

మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం మహాసభలు జూలై 27,28 తేదీన నెల్లూరులో జరుగుతాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర ఉత్తదారుల సంఘం నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం గుడివాడ ఆంజనేయపేటలోని సుందరయ్య భవనంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర ఉత్తిదారుల సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం గుడివాడ పట్టణ కమిటీ చంద్రగిరి శివ నాగమల్లేశ్వరరావు, వడ్డెర ఉత్తిదారుల సంఘం గుడివాడ పట్టణ కమిటీ సభ్యులు రేపాని కొండ, బండి శ్రీను, చల్లా రాంబాబు, తమ్మిశెట్టి దుర్గారావు పాల్గొన్నారు.

ఏడాది పాలనపై కరపత్రాలు పంపిణీ

అవనిగడ్డలో కరపత్రాలు అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి 47,456 కోట్ల నిధులు కేటాయించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బండారుగూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ ఇంటింటి ప్రచారం నిర్వహించి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివద్ధి పథకాలతో రూపొందించిన కరపత్రాలను, గన్నవరం నియోజక వర్గంలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలతో రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో 34 శాతం బీసీలకు కేటాయించడంతోపాటు, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండేటి నాగరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : తెలుగుదేశం పార్టీ చేపట్టిన సుపరిపాలన ముందడుగు కార్యక్రమం అవనిగడ్డలోని ఒకటో వార్డులో నిర్వహించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు కూటమి ప్రభుత్వం ద్వారా చేపట్టే అభివద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి కరపత్రాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, ఎలవర్తి ఆది మండలి వెంకటేశ్వరరావు, ఎలవర్తి చిన్న ఆదప వెంకటేశ్వరరావు, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, లింగం బాబురావు, పాల్గొన్నారు.

నున్న కో ఆపరేటివ్ సొసైటీ టర్నోవర్ లక్ష్యం రూ.100 కోట్లు

పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్ శ్రీనివాస్‌రెడ్డి

విజయవాడ రూరల్ : రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉన్న విజయవాడ రూరల్ మండలం నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) వ్యాపార లావాదేవీలను రూ.100 కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్ కలకోటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. వందేళ్లకుపైగా చరిత్ర ఉన్న సొసైటీ ప్రస్తుతం రూ.77 కోట్ల టర్నోవర్‌కు చేరుకుందని, దీనిని రూ.100 కోట్లకు పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి కొత్తగా నియమించబడిన ముగ్గురు సభ్యుల కమిటీ గురువారం బాధ్యతలు స్వీకరించింది. సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్, సొసైటీ పర్సన్ ఇన్ ఛార్జ్ (పీఐసీ) భూక్య శ్రీనివాసరావు, సత్యనారాయణపురంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చీఫ్ మేనేజర్ సీవీ శ్రీనివాసరావుతో కలిసి ఈ బాధ్యతలను అప్పగించారు. చైర్‌పర్సన్ కలకోటి శ్రీనివాసరెడ్డి నేతత్వంలోని త్రిసభ్య కమిటీ సభ్యులు పామర్తి శ్రీనివాసరావు, గంపా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అప్పటి సంఘం అధ్యక్షుడు పోలారెడ్డి సాంబిరెడ్డితో కలిసి సొసైటీని లాభాల బాటలోకి తీసుకువెళ్లడటంతో పాటు రైతులకు బహుళ ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టామన్నారు. ఫలితంగానే నేడు సంఘం మంచి లాభాలలో నడుస్తోందన్నారు. ప్రస్తుతం సంఘంలో సుమారు 2,666 మంది సభ్యులుండగా, రూ.40 కోట్లకుపైగా పలు రకాల రుణాలను బట్వాడా చేసినట్లు తెలిపారు. అందులో సుమారు రూ.17 కోట్ల వరకు బంగారు రుణాలు ఉన్నాయన్నారు. అలాగే సంఘానికి రూ.37 కోట్లపైగా పలు రకాల డిపాజిట్లు కూడా ఉన్నట్లు చెప్పారు. త్వరలోనే సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి సొసైటీని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తామన్నారు. అందులో భాగంగానే వ్యాపార లావాదేవీలను రూ.100 కోట్లకు పెంచాలనే ఆలోచన ఉందన్నారు. ఇప్పటికే తమ సంఘం వాణిజ్య బ్యాంకులతో పోటీగా రైతులకు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలతోపాటు పంట రుణాలను కూడా అందజేస్తోందన్నారు. వాణిజ్య బ్యాంకులకు ధీటుగా లాకర్ సౌకర్యం కల్పించామని తెలిపారు. సొసైటీని కంప్యూటరీకరణ చేశామని, బ్యాంకింగ్ లావాదేవీలన్నీ ఇకపై ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్ గుంకట చిన వెంకటరెడ్డి, భూముల బాలశేఖర్‌రెడ్డి, గుంటక ప్రభాకర్‌రెడ్డి, నున్న సర్పంచ్ కాటూరి సరళ, పంచాయతీ కార్యదర్శి కోట సురేష్‌బాబు, సొసైటీ సీఈఓ తాడంకి రమేష్, టీడీపీ గ్రామ ప్రధాన కార్యదర్శి మాదు శివరామప్రసాద్, పోలారెడ్డి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్‌పర్సన్ శ్రీనివాస్‌రెడ్డి, త్రిసభ్య కమిటీ డైరెక్టర్లు

న్యాయవాదుల దినోత్సవం

ప్రజాశక్తి-మైలవరం: అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో గురువారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం మెంబర్లు ప్రసాద్, కిషోర్, దినేష్, సీనియర్ న్యాయవాది బుద్ధవరపు వెంకటరావు, తనుజులను ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాస్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా న్యాయవాదులు పేదల పక్షాన వాదిస్తూ న్యాయవాద వృత్తికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం పిఎస్టీలు చనుమోలు నాగభూషణం, శీలం రామిరెడ్డి, చలువాది హరీష్ కుమార్ గుప్తా, సీనియర్ లైన్ మెంబర్లు గొల్లపూడి వెంకటేశ్వరరావు, మేడసానికిషోర్, లేళ్ల ఏడుకొండలు, చంద్రశేఖర్, శివకృష్ణ, సంగు రాంప్రసాద్, లక్ష్మీ గణేష్, పబ్బిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-నందిగామ: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మధ్యవర్తిత్వం-మన దేశం అనే నినాదంతో నందిగామ కోర్టుల ఆవరణము నుండి నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1కె వాక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మీడియేషన్ ద్వారా కక్ష దారులకు సత్వరం న్యాయం జరిగేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, అందులో భాగంగా కొంతమంది న్యాయవాదులకు మీడియేషన్ ట్రైనింగ్ ఇచ్చి వారి ద్వారా వివిధ కేసుల్లో ఇరువర్గాలను పిలిపించి వారికి సరియైన రీతిలో చెప్పి వారి యొక్క కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునేటందుకు ఇది ఒక ఉత్తమమైన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, బార్ ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, లైబ్రరియన్ షేక్ అజాద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చావలి సాంబశివరావు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ తాడేపల్లి కాంతారావు, సీనియర్ జూనియర్ న్యాయవాదులైన కన్నెగంటి జీవరత్నం, మట్ట ప్రసాద్, షేక్ సైదా, చిరుమామిళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు

ప్రజాశక్తి-మైలవరం: కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్లో ఎరువులను అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారిని సంధ్యారాణి హెచ్చరించారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో గురువారం ఎరువుల అమ్మే వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అమ్మకానికి ఈపాస్ నందు తప్పనిసరిగా నమోదు చేయాలని, డీలర్లు స్టాక్ బోర్డును అప్డేట్ చేయాలన్నారు. రైతులకు రసాయన ఎరువుల వాడకాన్ని 15 శాతం తగ్గించాలని, నానో యూరియా, నానో డీఏపీలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పురుగుమందుల వ్యాపారులు, డీలర్లు పాల్గొన్నారు.

300 కస్టమర్ టచ్ పాయింట్లకు చేరిన స్కోడా ఆటో

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: స్కోడా ఆటో 130 సంవత్సరాల వేడుక చేసుకుంటున్న సందర్భంగా 300 కస్టమర్ టచ్ పాయింట్‌లకు చేరుకుందని సంస్థ బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు. నగరంలోని స్కోడా సంస్థలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ నెల ప్రారంభంలో బ్రాండ్ 2025 మొదటి అర్ధభాగపు అత్యధిక అర్ధ వార్షిక అమ్మకాలను సాధించిందని తెలిపారు. మరో విజయంలో కంపెనీ ఇప్పుడు 300 కస్టమర్ టచ్ పాయింట్‌లను దాటిందని, 172 నగరాల్లోని కొనుగోలుదారులకు సేవలు అందిస్తోందని తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-గంపలగూడెం: పెద్ద కొమెర-తోటమూలలో ఉన్న నవ్య శ్రీ మెన్యూర్స్ (ఎరువుల దుకాణం)ను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన రికార్డులను, ధరల పట్టికను, నిల్వలను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఆ దుకాణంలో అమ్మకాలు చేస్తున్న సూక్ష్మ పోషక ఎరువులకు చెందిన లైసెన్స్ రెన్యువల్ లేనందున పోషక ఎరువుల అమ్మకాలను వెంటనే నిలిపివేయాలని యజమానులను ఆదేశించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు వి హనుమంతరావు, ఎస్సై కే.నాగరాజు, తిరువూరు ఏడిఏ కెనడి, గంపలగూడెం వ్యవసాయ అధికారి వివి ఎస్ ఆర్ ఎస్ హరీష్, గ్రామ అధికారి గంటా ప్రతాప్ తదితరులు ఉన్నారు.

రెడ్డిగూడెం: వ్యవసాయ శాఖ కమిషనరేట్ మంగళగిరి కార్యాలయ సిబ్బంది ఏడిఏఆర్ శశిధర్ రెడ్డి, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ ఏలూరు సిఐ సిహెచ్.రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో రెడ్డిగూడెం మండలంలోని ఎరువులు, పురుగు మందులు, విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. '0' ఫామ్స్ లేని ఎరువులు 58.339 మెట్రిక్ టన్నులు విలువ రూ.18.77 లక్షలు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని పురుగుమందులు 100.5 లీటర్లు విలువ రూ.1.06 లక్షల అమ్మకాలు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కే శశికళ, తహసీల్దార్ జె.సుశీల దేవి, మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు, ఏఈవో పవన్‌కుమార్ పాల్గొన్నారు.

మోటార్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి-జి.కొండూరు: మండలంలోని చెవుటూరు గ్రామంలో గత పది రోజుల నుండి వీధి కుళాయిలు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీంతో బుధవారం మహిళలు నీటి కుళాయిల వద్ద ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఖాళీ బిందెలతో మహిళల నిరసన అంటూ ప్రజాశక్తిలో కథనం ప్రచురితం చేయగా స్పందించిన అధికారులు వెంటనే మోటార్ మరమ్మతులు నిర్వహించి ప్రజలకు నీరు అందించారు.

పిఎసిఎస్ అధ్యక్షునిగా శ్రీహరి

ప్రజాశక్తి-జి.కొండూరు: టిడిపి నాయకులు సుఖవాసి శ్రీహరి కుంటముక్కల పిఎసిఎస్ అధ్యక్షునిగా గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ సంఘానికి సేవలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛాలు అందించారు.

ఇగ్నోలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం జులై 2025 సెషన్ కు ఆన్ లైన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, డిప్లమా మరియు సర్టిఫికేట్ ప్రోగ్రాంలకు దరఖాస్తుల స్వీకరణ జులై 31వ తేదీ వరకు పొడిగించినట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కె.సుమలత గురువారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పి.జి రెండవ సంవత్సరం మరియు డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం చదివే విద్యార్థులు కూడా రీరిజిస్ట్రేషన్ ఫీజును ఆన్ లైన్ ద్వారా జులై 31వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు.ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగాగానీ లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

గురుకుల పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి-జి.కొండూరు: మండలంలోని కుంటముక్కల బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా ఆకస్మికంగా తనిఖీ చేసారు. జేఈఈ, నీట్‌లో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినిలతో ఆయన ముచ్చటించారు. కొద్ది రోజుల్లో నిపుణులను ఏర్పాటు చేసి మెరుగైన ర్యాంకులు సాధించేందుకు తోడ్పాటు ఇస్తానని విద్యార్థులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, వంట గదులని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకుని అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత కావాలని ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సిసి జూనియర్ వారెంట్ ఆఫీసర్ సూరజ్ చెప్పారు. పాతబస్తీలోనే ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ ఎన్సీసీ అధికారి బి.బ్రహ్మేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు ఎన్సిసి విద్యార్థులకుమొక్కల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది విద్యార్థులు తమ ఇంటి నుంచే మొదలు పెట్టాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించే బాధ్యత కూడా విద్యార్థులే తీసుకోవాలన్నారు. అనంతరం సార్జెంట్ ఆర్. బిస్టను కలుపుకుని వారెంట్ ఆఫీసర్ సూరజ్ ఎన్సిసిలోకి విద్యార్థుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టారు. వయసు, విషయ పరిజ్ఞానం, దేహ దారుఢ్యం అనుసరించి 50 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు యు. వెంకటేశ్వరరావు, కె. శ్రీనివాస్, డాక్టర్ ఎస్. వెంకటేశ్వరరావు, జి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.